19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 01 జులై 2025 పేజీలు : 8


## ధర్మశాల స్థలంలోనే ఇసుక పాయింట్ ఏర్పాటు చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30:** రాజరాజేశ్వరస్వామి ధర్మశాల స్థలంలోనే ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని, ధర్మశాల స్థలాన్ని ఇతర అవసరాలకు కేటాయించవద్దని కోరుతూ సోమవారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ లేకపోవడంతో ప్రజలు, నిర్మాణదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటరీ కెనాల్ మధ్యలో గల ధర్మశాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడానికి డైరెక్టర్ మైనెరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్కు నివేదించామని, ధర్మశాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడానికి డైరెక్టర్ మైనెరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారు నిర్ణయం తీసుకునే సమయంలో ఆ స్థలాన్ని కొందరు ప్రైవేట్ వ్యక్తులకు లీజు ఇవ్వనున్నట్లు తెలియ వచ్చిందని, ధర్మశాల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు లీజుకు ఇస్తే ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటుకు అనువైన స్థలం పొందడం ఇబ్బందిగా మారుతుం దని, ఈ విషయమై స్పందించి శ్రీరాజ రాజేశ్వరస్వామి ధర్మశాల స్థలంలోనే ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు అయ్యేలా చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**• జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30:** ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాల ని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని ఆడిటోరియం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ స్వయంగా స్వీకరించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సాను కూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్.లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా మెహందీ ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30:** ప్రకృతి ఒడిలో లభించేటువంటి మైదాకు అలంకరించడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, అందానికి శోభ తీసుకువ స్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని శివ వీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో సంబరంగా నిర్వహించిన అల్ఫోర్స్ మెహిందీ ఉత్సవ్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో మైదాకుకు ప్రత్యేకత ఉందని, చాలామంది ఈ మాసంలో మైదాకు పెట్టుకోవడానికి ఆసక్తి చూపడమే కాకుండా మైదాకు ద్వారా కలిగే అటువంటి లాభాలను ఇతరులు తెలియపరచడంలో చాలా కీలకంగా వ్యవహరిస్తానని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. ప్రకృతి ఒడిలో లభిస్తున్నటువంటి మైదాకు ద్వారా కేవలం అందం తీసుకురావడమే కాకుండా శారీరకంగా ఎదురవుతున్నటు వంటి పలు సమస్యలకు ఔషధం అని చెప్పారు. ముఖ్యంగా పలు శుభకార్యా లకు అలంకరించినటువంటి మెహందీ సాధారణ రోజుల్లో సైతం వ్యక్తిగత శోభకు సైతం ఈ మైదాకును అలంకా రంగా పెట్టుకుంటారని, ఉత్సవా లలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించిన టువంటి పలు మెహేంది ఆధారిత నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా ఆసక్తిని కల్గించాయి. ప్రిన్సి పాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30:** సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని 35వ వార్డులో రూ.13లక్షలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైనేజి పనులకు ఆయన స్థానిక నాయకులతో కలసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు చేపట్టడానికి కేంద్ర మంత్రిని కలిసి విన్నించినట్లు తెలిపారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తు అవసరాలకు ఆలోచన చేసి పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణ ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించారు. మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, నాయకులు ఆదు వాల లక్ష్మణ్, బాలే శంకర్, బొలుసాని పద్మావతి శ్రీనివాస్, సిరిసిల్ల శ్రీనివాస్, టివి సత్యం, ఉమాభారతి, టివి సూర్యం, ఏవో శ్రీనివాస్, ఈఈ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**• జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30:** పదవీ విరమణ పొందిన అధికా రుల సేవలు స్ఫూర్తివంతమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. విధి నిర్వహణలో అందరి మన్ననలు అందు కొని పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐ మన్మథ రావు, ఏఎస్ఐ ఖాజా నజమోద్దీన్ లను సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శాలువా, పులమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయ న్నారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహిం చి పదవీవిరమణ చేసిన సేవను మరు వమని, పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని పోలీసు రిటైర్మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యు లతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. అనంతరం పదవి విరమణ పొందిన ఎస్ఐ మన్మధ రావు , ఏఎస్ఐ ఖాజా నజమోద్దీన్ లను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.

## ఏకరూప దుస్తుల వితరణ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 30 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న పి మోహన్ రావు గారు ఈరోజు పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా పాఠశాలలో చదువుతున్న 110 మంది విద్యార్థిని,విద్యార్థులకు తన సొంత ఖర్చులతో 50000 రూపాయలు వెచ్చించి ఏకరూప దుస్తులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. మానవతా దృక్పథాన్ని విశాల హృదయాన్ని విద్య పట్ల తన అభిమానాన్ని కొనియాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలియజేస్తూ పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

## గొల్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 30 :** గొల్లపల్లి గ్రామ శివారులో ఎల్లారెడ్డిపేట ఎస్సై కే.రాహుల్ రెడ్డి తన సిబ్బందితో వాహనాల తనిఖీ నిర్వహించినారు. ఇట్టి వాహన తనిఖీలో ఇద్దరు వ్యక్తులు మందు తాగి బండి నడపగా వారిపై కేసు నమోదు అయినదని, మరియు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని విధిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని ఎస్సై పేర్కొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు పోటీలో ఎంపిక



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 30 :** రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికైన విద్యార్థులు తిమ్మాపూర్ మండలంలో మూడవ తరగతి చదువుతున్నటువంటి శ్యాంసుందర్ ధన్విన్ ఆర్యనాథన్ లు రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు ఎన్నికైనట్టు స్థానిక పీడి బన్సీలాల్ గారు తెలపడం జరిగింది రాష్ట్రస్థాయి 4వ తరగతి ప్రవేశాలకు రేపటి నుండి హకీంపేటలో గల స్పోర్ట్స్ స్కూల్ లో జరిగే ఎంపిక పోటీలలో పాల్గొంటారని తెలపడం జరిగింది రాజ్య స్థాయికి ఎంపికైన విద్యార్థులను తిమ్మాపూర్ మండలం విద్యాధికారి %ఎ%.శ్రీనివాస్ గారు మరియు స్థానిక ప్రధానోపాధ్యాయులు %ూ%. శ్రీనివాస్ గారు మరియు సిఆర్పిలు నరోత్తం, శ్రీనివాస్ ,నాగరాజు, పావని, రాజ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## అమ్మ పరివార్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి చేయుత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30.** అమ్మ పరివార్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి సోమవారం గోదారి ఖనిలో చేయూతనిచ్చారు. అమ్మపరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా, కటుకూరి అద్వైత ప్రణవ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి యొక్క అమ్మమ్మ తాతయ్య చిట్టేటి సునీత-శ్రీనివాస్ రెడ్డి వారి యొక్క తల్లిదండ్రులు సుప్రియ-ఆదర్శ్ రెడ్డి కలిసి మల్లారపు పోషమల్లు అనే నిరుపేద కుటుంబానికి 25 కిలోల రైస్ బాగ్ తో పాటు 2500 కిరాణా సామాగ్రిని వారు అందజేశారు.

# పౌర హక్కులపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలి



**చురకలు విలేఖరి తిమ్మాపూర్ జూన్ 30:** రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అన్నారు మండల డిప్యూటీ తహసీల్దార్ బి.రాకేష్ కుమార్.నేడు తిమ్మాపూర్ మండలం నుస్తులపూర్ గ్రామంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవానికి హాజరై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి సభకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటు రాజ్యాంగం ద్వారా సక్రమించిన హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు.ఏదైనా సమస్యలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు.అందరూ తమ హక్కులను పొందాలని అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ప్రజలంతా కలిసిమెలిసి ఉంటున్నారని ఇదేవిధంగా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు.అనంతరం అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి మాట్లాడుతూ సమాజంలో కులాల పట్ల, వ్యక్తుల పట్ల ఆర్థిక అసమానతలు తొలగించడానికి, సమాజంలో అంటరా నితనం అనేది లేకుండా నిర్మూలించడ మే పౌర హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాటుప డాలని అన్నారు. ఏఎస్సై దామోదర్ రావు,ఏఈ సురేందర్ రెడ్డి,పలు డిపార్ట్ మెంట్ అధికారులు, అంబేద్కర్ సంఘ నాయకులు చిరంజీవి, చంద్రయ్యా, సాయిలు మాజీ ఎంపీటీసీ కొత్త తిరుపతి రెడ్డి,భూదరపు శ్రీనివాస్, సిరికొండ కొండల్ రావు,పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రోడ్డ రమేష్,సంపత్ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఆర్.ఎస్.కె వారు చేస్తున్న పని భేష్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30.** మహిళల అభ్యున్నతి కోసం ఆర్.ఎస్.కె సంస్థ వారు చేస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ భేష్ అని పెద్దపెల్లి జిల్లా వైద్యాధికారిని డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు. సోమవారం ఆపన్నహస్తం స్వచ్ఛంద సంస్థ ద్వారా రేండ్ల శారద కుమారస్వామి నేర్పిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం కల్వచర్ల గ్రామంలోని మారుతినగర్ లో సోమవారం 9వ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం మహిళా బ్యాచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రసన్నకుమారి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా డీఎం %డ% హెచ్ ఓ మాట్లాడుతూ ఆర్ ఎస్ కె ఆపన్న హస్తం సంస్థ ద్వారా మహిళల కోసం చేస్తున్న సేవలను చూసి రేండ్ల శారద కుమారస్వామి ని అభినందించారు. వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటి చుట్టు పరిసరాలలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని మహిళలకు సూచనలు ఇచ్చారు. ఆరోగ్య సమస్యల గురించి నేనెప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పదోన్నతిపై వెళుతున్న ఫైనాన్స్ ఎజియంకు ఆత్మీయ సన్మానం




చురకను ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30. పదోన్నతి పై వెళుతున్న ఫైనాన్స్ ఏటీఎం సోమవారం ఘనంగా సన్మానించారు. సోమవారం జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతి గా విధులు నిర్వహిస్తూ కార్పోరేట్ కార్యాలయం ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఇంటర్నల్ ఆడిట్ విభాగాధిపతిగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న పోకూరి శ్రీనివాసులు ను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండం-3 ఏరియాలో సుమారు 6 సంవత్సరాల పాటు విధేయతతో, అంకిత భావంతో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్పోరేట్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఇంటర్నల్ ఆడిట్ విభాగాధిపతిగా పదోన్నతి పొందినందుకు గాను వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజియం బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, చంద్రశేఖర్, బి.వి. సత్య నారాయణ, రాజారెడ్డి, సుదర్శనం, రాజేంద్ర కుమార్, జనార్ధన రెడ్డి, ఐలయ్య, నాగేశ్వర రావు, రాజేశ్వరి, తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణ ప్రథమ ధ్యేయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30. :** కార్మికుల హక్కుల పరిరక్షణ ప్రథమ ధ్యేయమని చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి అన్నారు.హైదరాబాద్ సబర్బ్‌లోని సిగాచి కెమికల్ ఫ్యాక్టరీలో జరిగిన రియాక్షన్ బ్లాస్ట్ లో గాయపడ్డ కార్మికులను తెలంగాణ రాష్ట్ర కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. ప్రణమ్ హాస్పిటల్ లో చికిత్స పొందు తున్న బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి , వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన మంత్రి ఫ్యాక్టరీ యాజమాన్యం నుండి పూర్తి నివేదిక కోరారు. కార్మికుల భద్రతే ప్రథమ ప్రాధాన్యత అనే ఉద్దేశంతో, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్మికుల హక్కులను పరిరక్షించడమే మా బాధ్యత. బాధితుల కుటుంబాలకు అన్ని విధాలుగా సాయం అందేలా చూస్తాం,అని మంత్రి స్పష్టం చేశారు.

# నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 30 :** జగిత్యాల పట్టణ శ్రీ వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం జరుగగా నూతన కార్యవర్గానికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయ కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి ఆనంతుల విటలయ్య డైరెక్టర్లు తోగిటి శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, చికోటి శ్రీనివాస్, చోటపెల్లి నారాయణ, జోగ మల్లేశం,ముస్కె శ్రీనివాస్, ధరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సాయం



**చురకలు విలేకరి,బుగ్గారం , జూన్ 30 :** ఇటీవల మృతి చెందిన కలమడుగు రాజు కుటుంబానికి బుగ్గారం, చందయ్యాపల్లె వాసులు ఆసరగా నిలిచి మేమున్నామంటూ భరోసా కల్పించారు. బుగ్గారం మండలం చందయ్యాపల్లెకు చెందిన రాజు నిరుపేద కుటుంబం ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోసిస్తున్న సందర్భంలో హటాత్తుగా ఆయన మృత్యువాత పడడంతో ఆ కుటుంబం దిక్కులేని పరిస్థితుల్లోకీ నెట్టివేయబడింది. చందయ్యాపల్లె గ్రామస్థులు రాజు స్నేహితులు కొందరు చందాలు వేసుకుని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నగునూరి నర్సాగౌడ్ 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు,నగదును మృతుడి తల్లి కలమదుగు లక్ష్మీకి అందించారు. కార్యక్రమం లో నాయకులు దేశవేణి శంకర్, జంగా శ్రీనివాస్,కొడిమ్యాల రాజన్న, పరుమాల సత్తయ్య గాదే ప్రభాకర్, మ్యాకల వెంకటేష్,కొండ్ర భీమేష్,బియ్యాల కొమురయ్య, బియ్యాల శేఖర్, గాదే మహేష్, బియ్యాలా చంద్రయ్య, చల్ల గంగయ్య,కలమదుగు రెడ్డి,మడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు వంద శాతం ఫీజు రాయితీ కల్పించండి

**-పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేయాలి**
**-టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా**



**చురకలు విలేఖరి,సిరిసిల్ల,జూన్ 30 :** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో నూటికి నూరు శాతం ఫీజు రాయితీని కల్పించాలని (టియుడబ్ల్యూజే హెచ్ 143) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝుకు యూనియన్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ పాత్రికేయులు ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజంలోని సమస్యలను అనునిత్యం చేరవేస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తున్నారన్నారు,అలాగే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు కోసం జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పేద,మధ్య తరగతి వర్గాల వారే ఎక్కువమంది జర్నలిస్టులు ఉన్నారని,ప్రైవేట్ విద్యాసంస్థల్లో వారి పిల్లలకు నూటికి నూరు శాతం ఫీజు రాయితీతో పాటు పాఠ్య పుస్తకాలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అలాగే గతంలో కొందరు ప్రైవేటు విద్యాసంస్థల వారు డీఈవో ఉత్తర్వులను కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఈసారైనా ఖచ్చితంగా ప్రతి విద్యా సంస్థల యజమానులు మీ ద్వారా విడుదలైన ఆదేశాలను అమలు చేసే విధంగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్ సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టు పిల్లలకు నూటికి నూరు శాతం రాయితీని అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, తంగళ్ళపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయులు గడదాసు ప్రసాద్, కొలిపాక నరసయ్య, సయ్యద్ అలీ, జితేందర్ రావు, లింగం గోపి, కొత్వాల్ శ్రీనివాస్,జిల్లా రమేష్,రాజశేఖర్, సాగర్,షేక్ రియాజ్,విష్ణు, గంగాధర్, దుబ్బాక రాజు,మదు సాగర్, దేవేందర్, దేవరాజు, అనిల్ రావు,అజారొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# కేశపూర్‌లో పౌర హక్కుల దినోత్సవం



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం జూన్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపుర్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవం జరిగింది. ఈసందర్భంగా గ్రామపంచాయతీ కార్యలయం అవరణంలో పౌర హకుల గురించి రెవెన్యూ అధికారులు గ్రామస్తులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టలపైన అవగాహన పెంచుకోవాలని అదికారులు పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో జునియర్ అసిస్టెంట్ ప్రశాంత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30 :** జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 4 లక్షల 50 వేల విలువగల చెక్కులను సోమవారం జగిత్యాల క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మాజీ చైర్మన్ మోర హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల రూరల్, జూన్ 30 :** జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన దుమాల గంగారం కుమారుడు దుమాల రాజేష్ ఆదివారం రాత్రి తిప్పన్నపెట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ లు దుమాల తిరుపతి, మల్లారెడ్డి, బాలముకుందం, తదితరులున్నారు.

## తెలంగాణ బోనాల కవితల పోటీలు

**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 30 :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయమైన బోనాల ఉత్సావాల సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల ఆధ్వర్యంలో బోనాల ఉత్సావాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ బోనాల విశిష్టతను తెలుపుతూ 25 – 30 పంక్తుల కవితను క్రింది వాట్సప్ నంబర్లకు జులై 5 వతేది లోగా పంపాలని, మరిన్ని వివరాలకు అయిత అనిత 8985348424, లక్కరాజు శ్రీలక్ష్మి 9789728413 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ఇబ్రహింపట్నంలో ప్రజావాణి



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని తహసీల్ కార్యలయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా పలుశాఖల కు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, ఎంఇఓ బండారి మధు, ఎపియం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్టీసీ కండక్టర్ పదవి విరమణ కార్యక్రమం



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూన్ 30 :** స్థానిక కోరుట్ల ఆర్టీసీ డిపోలో 32 సంవత్సరాలుగా నిరంతరంగా సేవలందించిన సిటియు-ఎస్ డబ్ల్యూ ఎఫ్ ( సి ఐ టి యు - ఎస్ డబ్ల్యూ ఎఫ్) కోరుట్ల డిపో కార్యదర్శి ఎం జీ. నర్సయ్య పదవీ విరమణ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి డిపో మేనేజర్‌తో పాటు వివిధ స్థాయిల ఆర్టీసీ అధికారులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా సి ఐ టి యు జగిత్యాల జిల్లా మాజీ కార్యదర్శి జీ. తిరుపతి నాయక్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ములుగూరి రాజయ్య, జిల్లా కమిటీ సభ్యులు విశ్వేశ్వర్, జగిత్యాల డిపో సెక్రటరీ ప్రసాద్, కోశాధికారి స్వామి, హాజీపుర హఫీజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సయ్య తన ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న అనేక ఒడిదుడుకులు, పోరాటాలు, తన కుటుంబం, ఉద్యోగాన్ని సమతుల్యంగా నిర్వహించిన తీరు గురించి పంచుకున్నారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంతి కోసం కాకుండా, శక్తి ఉన్నంత వరకు కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు. వీరికి సహచరులు, సంఘ నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమం ఆనందంగా, సాంఘిక స్ఫూర్తితో సాగింది.

# సెల్ టవర్ ఎక్కిన యువకుడు

**-సురక్షితంగా క్రిందికి దించిన సీఐ**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 30 :** ధర్మపురి పట్టణానికి గడిపెల్లి గోపి అలియాస్ గోపాల్ ధర్మపురి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సెల్ టవర్ ఎక్కాడు. ధర్మపురి సిఐ చాకచక్యంగా వ్యవహరించి కిందికి దించారు. ధర్మపురి పట్టణంలో నివసిస్తున్న గోపి భార్యతో కుటుంబ విషయంలో గొడవపడి సెల్ టవర్ ఎక్కి ఆత్మహత్య ప్రయత్నం చేసుకోపోగా, స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ధర్మపురి సిఐ ఎ.రాంనర్సింహా రెడ్డి వెంటనే స్పందించి, హుటాహుటిన పోలీస్ సిబ్బంది యుక్తంగా అక్కడకు వెళ్ళి, ఫైర్ ఇంజన్ పిలిపించి, ఫైర్ ఇంజన్ లో వున్న వైర్లెస్ మైక్ తో గోపి కూతురు భార్యతో అతనితో మాట్లాడించి, సిఐ గోపి తో మాట్లాడి, తనకు నచ్చచెప్పగా గోపి ఎట్టకేలకు సుమారు ఒక గంటన్నర తరువాత టవర్ పైనుంచి కిందికి దిగినాడు, వెంటనే అతన్ని సిఐ పోలీస్ వాహనంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ తరలించి, చికిత్స అందించారు. వెంటనే స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన సిఐ రాంనారసింహా రెడ్డి పోలీస్ స్టేషన్ సిబ్బందిని, ఫైర్ సిబ్బందిని ధర్మపురి పట్టణ వాసులు స్థానికులు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 30 :** కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రాజారం గ్రామంలో ఇండ్లు మంజూరు అయిన వారి మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వం కు రాష్ట్ర ఎస్సి,ఎస్టి మైనారిటీ దివ్యంగుల సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనభట్ల దినేష్, వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఎదులాపురం మహేందర్, నాయకులు రంగు అశోక్, గుణిశెట్టి కాశినాతం, ఎర్రవేని బాపు,అయిత రత్నాకర్, గరిగంటి సత్తయ్య, జెల్ల సాయి, జిల్లాపెల్లి లింగయ్య, మచ్చ లక్ష్మిపతి, గట్లరాకేష్,గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ఏఎంసి కార్యదర్శి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30 :** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు ఏఎంసి కార్యదర్శి శ్రీనివాస్ పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిఎం ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పీరిలను దర్శించుకున్న జువ్వాడి సోదరులు




**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 30 :** మొహర్రం వేడుకల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని అయిలాపూర్ దర్వాజా వద్ద భూమ్ సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీరిలను సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావులు స్థానిక నాయకులతో కలసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జువ్వాడి సోదరులను పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మసీదుకు స్థలాన్ని కేటాయించాలని వినతి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30 :** జగిత్యాల మున్సిపాలిటీలో విలీనమైన నూకపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో మసీదుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ సోమవారం జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు ఎంఏ. బారీ ఆధ్వర్యంలో నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూక్కపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ ప్రభుత్వం ఇటీవలే జగిత్యాల మున్సిపాలిటీలో విలీనం చేసిందని, కాలనీలో అన్ని వర్గాల ప్రజలు ఉంటున్నందున అక్కడ ఓ మసీదు నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. అలాగే జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద గల ముస్లిం స్మశాన వాటిక ముందు గల ట్రాన్స్ ఫార్మర్‌ను మరోచోటుకు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ముస్లిం కమిటీ నాయకులు,నూకపల్లి డబుల్‌బెడ్ రూమ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పైడిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 30 :** కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరు పాటు పడాలని స్థానిక ఎస్ఐ ఆర్.ఉమాసాగర్, ఆర్ఐ లు రాం రెడ్డి, రాజేశ్వరిలు అన్నారు. మండలంలో సోమవారం పైడిపల్లి లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెల కొన్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో ఆయా శాఖల అధికారుల తో పాటు దళిత సంఘాల నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ



**చురకలు విలేకరి, వెల్గటూర్, జూన్ 30 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా సోమవారం మండలంలోని స్థంభం పల్లి గ్రామంలో గుగ్గిళ్లల్ల ప్రమీల, గోరువంతుల సువర్ణ, తోగిటి కళావతి, భూపెల్లి వసంత,తోగిటి తిరుపతి, ల ఇళ్ల నిర్మాణానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్టంలో ఇండ్లు లేని నిరుపేదలు ఉండకూడదు అనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఈ అవకాశాన్ని నిరుపేద లు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాస శ్రీధర్, హరి ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సప్ప లింగయ్య, మున్నూరు కాపు సంగం అధ్యక్షులు పాదం దుబ్బస్వామీ, కొమురయ్య, హౌసింగ్ ఏ ఈ గౌతమి, పంచాయతీ కార్యదర్శి అంజిత్ కుమార్, ఫిల్డ్ అసిస్టెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 30 :** అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని 17వ వార్డుకు చెందిన 200 మంది యువకులు జిల్లా మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి, నాయకులు ఏఆర్. అక్బర్ ఆధ్వర్యంలో సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, టిపిసిసి నాయకులు జువ్వాడి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఏన్నాడు లేని విధంగా రైతులను రుణవిముక్తులను చేయాలనే సంకల్పంతో రూ.21 వేల కోట్లతో రైతు రుణమాఫీ అమలు చేసిందని, 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. గత పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అర్హులకు రేషన్కార్డులను కూడా జారీ చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు రేషన్కార్డులు చేసిందని, రేషన్కార్డుదారులకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. అర్హులైన వారందరికి విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి శంకుస్థాపన చేసిన జెట్టి లింగం



**చురకలు ప్రతినిధి, మెట్‌పల్లి,జూన్ 30 :** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలమేరకు మెట్‌పల్లి పట్నంలో 3 6 13 24 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి శంకుస్థాపన చేసిన మెట్‌పల్లి పట్టన అధ్యక్షులు జెట్టి లింగం, యమ రాజయ్య, ఇట్టి కార్యక్రమంలో మెట్‌పల్లి 6 వ వార్డు ఇంచార్జు బుర్రా మహేందర్, యాలేష్, 13 వ వార్డ్ ఇన్‌ఛార్జ్ కోముల సంతోష్ రెడ్డి, 24 వ వార్డ్ ఇన్‌ఛార్జ్ అదుర్తి హరిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం ఎంపిడిఓగా రామకృష్ణ



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల ఎంపిడిఓ గా రామకృష్ణ సోమవారం భాధ్యతలను స్వికరించారు. గతంలో ఇక్కడ పనీచేసిన ఎంపిడిఓ సాంబరి చంద్రశేఖర్ పదవి విరమణ పోందగా కోరుట్ల ఎంపిడిఓ రామకృష్ణ కు ఇబ్రహింపట్నం ఎంపీడీఓ గా భాధ్యతలు అప్పగించారు. కాగ నుతన ఎంపిడిఓ ను సిబ్బంది సాదరంగా ఆహ్వానించి సన్మానించారు.

## ఉపాధ్యాయ వృతి ఆదర్శప్రయమైనది

**-టి ఆర్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్**

**చురకలు విలేకరి,ధర్మపురి, జూన్, 30 :** మండలం లోని దొంతపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భట్టారి రాజేశం ఉద్యోగ విరమణ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా హాజరైన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్ మాట్లాడుతూ భట్టారి రాజేశం వృత్తి నిబద్ధత కు మరో పేరు గా విధులు నిర్వహించిన హక్కుల కోసం మా సంఘ బాధ్యుడు గా పని చేసినారు అని తెలుపుతూ అలాగే వృత్తులన్నీటి లోని ఉపాధ్యాయ వృత్తి ఆదర్శప్రాయం అయిందని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి సీతా లక్ష్మీ, నాయకులు ప్రభాకర్ రావు సురేష్, శ్రీనివాస్ గౌడ్, గజభికర్ గోవర్ధన్, దాసరి భీమయ్య,సతీష్, రమేష్ శ్రీకాంత్ వెంకటరమణ రాజన్న రమణ, నాయకులు మ్యాన పవన్ కుమార్,నితిన్, వేణు గోపాల్ పాఠశాల ఉపాద్యాయ బృందం ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్,మురళి, నీరజ,మమత,మానస, అన్నపూర్ణ,స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ఇది రాష్ట్ర రహదారి పరిస్థితి



**క్వారీ క్రషర్ల వాహనాల వల్ల ఈ దుర్భర పరిస్థితి -పట్టించుకునే నాతుడేడి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్,జూన్ 30 :** జగిత్యాల జిల్లా రాయపట్నం నుండి కరీంనగర్ వెళ్లే రాష్ట్ర రహదారి వెల్గటూర్ మండల కేంద్రం పెద్దవాగు బ్రిడ్జి ప్రక్కన రాజక్కపల్లె సమీపంలో స్టోన్ క్రేషర్లకు వెళ్లే భారీ వాహనాల ద్వారా రోడ్డంతా పాడయిపోయి వాహన దారులు సంవత్సరాల తరబడి నరక యాతన అనుభ విస్తున్నా పట్టించుకునే నాతుడే లేకపోవడం విచారకరం.క్రేషర్ల నుండి కంకర తరలించే భారీ వాహనాలతో రాష్ట్ర రహదారి పూర్తిగా చెడిపోయి వాహనాల రాకపోకలకు యమకూపంగా మారినా అడిగే నాతుడులేకపో గా ప్రతినిత్యం అదే రోడ్డుపై ప్రయానించేప్రజాప్రతినిధులు, అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరించంచడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమౌతున్నాయి.గుట్టలు తరిగిపోతున్నాయి కాని తమగ్రామ సంపద తరిగి పోతున్నా గ్రామానికి ప్రభుత్వం ద్వారా అట్టి క్రేషర్ల ద్వారా వచ్చే రాయల్టీ ఎమౌతుందో, ఎక్కడికి వెళుతుందో తెలియని పరిస్థితి, గుట్టలెన్నో మాయమైనా తమ గ్రామంమాత్రం ఎలాంటి మేలు జరుగలేదని,సంబంధిత అధికా రులు, క్రేషర్ యజమానులు కుమ్ముకై గ్రామ సంపదను దోచు కొంటున్నారని ప్రజలు వాపోతు న్నారు. తమ సంపదను దోచుకొ ని మా గ్రామాలకు తీవ్రనష్టం కలి గించడమే కాకుండా రాష్ట్ర రహదారిని భారీవాహనాల రాక పోక లతో పాడుచేసి ప్రయాణికులకు తీవ్ర ఇంబ్బందులు సృష్టిస్తున్నా రని దీనిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోక పోతే ఆందోళన చేపట్టెందుకు సిద్ధం కాక తప్పదని స్థానిక గ్రామాల ప్రజలు హేచ్చరిస్తున్నారు. వెంటనే ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిదులు తగుచర్యలు తీసుకొని క్రేషర్ల ద్వారా చెడిపో తున్న రాష్ట్ర రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ లీజ్ క్వారీలు, క్రషర్ల ద్వారా తమ గ్రామాలకు జరిగిన అన్యాయం పై పూర్తిస్థాయి లో విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని సంబంధిత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## పేద బాలుడి వైద్యానికి సాయం



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 30 :** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఓ నిరుపేద బాలుడి వైద్య ఖర్చులకోసం ఫేస్ బుక్ మిత్రులు రూ. 1.13 లక్షలు విరాళాలు అందించి అండగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి జిల్లా గూడూరు గ్రామానికి చెందిన మద్దిరాల మనోహర్, సరిత దంపతుల కుమారుడు రిత్విక్ గత 6 నెలల నుండి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు.తండ్రి మనోహర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పేదరికంతో కుమారుడి వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. అక్కడి సామాజిక మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి జూన్ 5 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి బాలుడి వైద్యానికి సాయం అందించాలని కోరాడు. ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన దాతలు రూ. 1.13 లక్షల విరాళాలను బాలుడు తల్లి సరిత బ్యాంకు ఖాతాకు పంపించారు. దాతల విరాళాలతో బాలుడికి వైద్య సేవలు అందిస్తున్నారు.

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30 :** రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పిఆర్టియు టీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు అన్నారు. మహమ్మద్ జుల్ఫెకర్ అలీ ఎస్జిటి ఎంపీపీఎస్ పొలాస ఉర్దూ మీడియం పదవి విరమణ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని వారు కోరారు. అనంతరం మహమ్మద్ జుల్ఫెకర్ అలీని సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్,అబ్దుల్లా బేగ్,ఆత్మ చరణ్ రావు,తస్లీమా పాషా తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూన్ 30 :** అన్నా అని పిలవగానే ఎప్పుడు మా వెన్నంటే ఉండి మాకు ఏదైనా సమస్య వస్తే ఎంత పనిలో ఉన్న పని వదులుకొని మాతో ఉండే మా ఆత్మీయ అన్నయ్య పగడల నవీన్ అన్న (అరుణ్ హెయిర్ కటింగ్) మెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్తదానం చెయ్యడం జరిగింది.మెట్పల్లి పట్టణానికి చెందిన ముత్యాల తరభయ్ హైదరాబాద్ పట్టణంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అత్యవసర చికిత్స నిమిత్తం బిఒ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ చెప్పడం తో పేషెంట్ వాళ్లకు హైదరాబాద్ లో ఎవరు తెలియక డోనర్ కోసం ప్రయత్నిస్తూ ఉండగా మెట్పల్లి పట్టణంలోని అరుణ్ హెయిర్ కటింగ్ నిర్వాహకుడు పగడల నవీన్ సమాచారం తెలుసుకొని మెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన పగడల నవీన్ ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# గురుకుల పాఠశాలలను పరిశీలించిన మంత్రి సతీమణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 30 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల, స్థంబంపల్లి లోని తెలంగాణ మోడల్ స్కూల్, మహాత్మా జ్యోతిభ పూలే గురుకుల పాఠశాలలను రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతాకుమారి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు.ఆదివారం జ్యోతిరావు పూలే గురుకులంలో పురుగుల అన్నం వెలుగుచూసిన నేపత్యంలో ఈ పాఠశాలలనుఆమెసందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సదుపాయాల గురించి అడిగి తెలుసు కున్నారు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.విద్యార్థుల కు పాఠశాలలో సదుపాయాల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ఉపాధ్యాయు లకు సూచించారు.మోడల్ స్కూల్ పాఠశాల లో క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని కోరగా మంత్రి దృష్టికి తీసుకెల్లి సత్వరమే మైదాన ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు మూరలీ గౌడ్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పి.హరిత, మహిళల కాంగ్రెస్ అధ్యక్షురాలు అనుమాల మంజుల, మోడల్ స్కూల్ ఇంచార్జ్ సందీప్ రావు, మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

# అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించి...

**-ప్రజావాణికి 157 దరఖాస్తుల రాక**
**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 30 :** ప్రజావాణిలో వచ్చే అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి వాటిని పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 157 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 45, హౌసింగ్ శాఖకు 33, డీఆర్డీఓకు 15, జిల్లా విద్యాధికారి 11, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 10, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 8, జిల్లా వ్యవసాయ అధికారి,జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పంచాయతీ అధికారి, ఏడీ ఎస్ఎల్ఆర్, జిల్లా పౌర సరఫరాల అధికారికి మూడు చొప్పున, ఫిషరీస్, జిల్లా సంక్షేమ అధికారి, ఈఈ నీటి పారుదల శాఖ, ఈఓ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి రెండు చొప్పున, ఎల్ డీ ఎం, ఈఈ పీఆర్, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ హ్యాండ్ లూమ్స్, మైనార్టీ, ఆర్ టీ సీ, జడ్పీ సీఈవో, ,సెస్, ఈఈ ఆర్ డబ్ల్యూ ఎస్, ఎస్పీ ఆఫీస్ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్ల ప్రధాన ఉపాధ్యాయుడు పదవీ విరమణ వీడ్కోలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30 :** రామగిరి మండలం, కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులుగా మరియు రామగిరి మండలం కల్వచర్ల స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న తూమ్ శోభన్ రావు సోమవారం ఉద్యోగ పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పాఠశాలలో జిల్లాస్థాయి మండల స్థాయి ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు అందరు కలిసి పదవి విరమణ పొందిన ప్రధానచార్యులు తూమ్ శోభన్ రావు దంపతులను పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో పూలు, పుష్ప గుచ్చాలు అందించి, పూలమాలలు వేసి, కండువాలు,శాలువాలు కప్పి, బహుమతులు,జ్ఞాపికలు, సన్మానపత్రం అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ1964వ సంవత్సరంలో జన్మించి,ఒక క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి 1983వ సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరి అంచలంచెలుగా ప్రధాన ఉపాధ్యాయ స్థాయికి ఎదిగి, మండల విద్యాధికారిగా కూడా పనిచేసి, 42 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో ఉండి వందలాది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయిలో విద్యను అందించి, ఎందరో మంది జీవితాలలో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి తూమ్ శోభన్ రావు ని కొనియాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కాట్నపెల్లి, గుండి నార్లపూర్, గర్షకుర్తి, నాగుల మల్యాల, ఏనుగల్, అనుపురం, నర్సింహపురం, కల్వచర్ల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఎంతోమంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉంటూ, విద్య యొక్క విలువను తెలియజేసిన మహానుభావుడు, వారు మండల స్థాయి తదుపరి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై సన్మానింపబడి, గురుబ్రహ్మ అవార్డు అందుకొనిన మహానుభావుడు తూము శోభన్ రావుకు దక్కిన గౌరవాలను గుర్తు చేశారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది సహజమని ఉపాధ్యాయ వృత్తిలో నేటి విద్యార్థిని, విద్యార్థులను రేపటి మంచి పౌరులుగా తీర్చించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని అన్నారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం తూమ్ శోభన్ రావు పీజీ హెచ్ఎంగా కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడం మా గ్రామ అదృష్టమని వారు అందరితో కలుపుగోలుగా ఉండి మంచి విద్యాగురువుగా పేరు, ప్రఖ్యాతులు సంపాదించారని ఆయన అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆయన పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అష్టైశ్వర్యాలతో శేష జీవితాన్ని సుఖ శాంతులతో గడపాలని భగవంతుని ఆశీస్సులు వారికి, వారి కుటుంబంపైన ఉండాలని వేడుకోవడం జరిగింది. కార్యక్రమంలో పెద్దపెల్లి డీసీఈబీ చైర్మన్ వి హనుమంతు, పెద్దపెల్లి ఏఎంవో డాక్టర్ పి ఎం షేక్, యంఈఓలు ఏ కొమరయ్య (రామగిరి), సురేంద్ర కుమార్ (పెద్దపల్లి), ఎన్ హరిప్రసాద్ (ముత్తారం), కల్వచర్ల స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ చిలగాని శ్రీధర్, మాజీ జెడ్పిటిసి సభ్యులు గంట వెంకట రమణారెడ్డి, మాజీ సర్పంచ్ గంటపద్మ, మాజీ ఉపసర్పంచ్ వేము కనుకయ్య, డిటిఎఫ్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మల్కా రామ్ కిషన్ రావు, టిపియుఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఎం సునీల్ రెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పోలు సత్యనారాయణ, సత్యనారాయణమూర్తి, శైలజరాణి, పాఠశాల శ్రేయోభిలాషులు, గ్రామ పెద్దలు కొలిపాక సారయ్య, ఏఏపిసి చైర్మన్ బొనగాని హారిక గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి డి వనజ, చంద్రశేఖర్ రెడ్డి, జి రమాదేవి, ఏ రవి, గుండేటి సత్యనారాయణ, కుంట వెంకటేశం, జి దేవేందర్, ఎం శంకర్, కే సతీష్,ఆకుల శ్రీనివాస్, విద్యార్థులు, గ్రామస్తులు,గ్రామ పెద్దలు, వారి కుటుం బ సభ్యులు, సహోపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొని, ఈ ఉద్యోగ విరమణ మహోత్సవ వేడుకను నిర్వహించి ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

## చినుకు పడితే చెరువే.!!



**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (30) :** జగిత్యాల పట్టణంలోని పలు వార్డుల్లో చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారుతుండగా, జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తా వద్ద గల సిటీ మెన్ టైలర్ ఎదుట చినుకు పడితే చాలు రోడ్డుపై వరద నీరు నిలిచిపోవడంతో చెరువును తలపిస్తోంది. చిరు జల్లులకే పట్టణంలోని నడిరోడ్డులో గల చౌరస్తా వద్ద వరద నీరు నిలిచి చెరువును తలపిస్తున్నప్పటికీ పాలకులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం కురిసిన వర్షానికి వరద నీరు రోడ్డుపై నిలిచి ఉండడం వల్ల వరద నీరు అటువైపు వెళ్లే క్రమంలో ఇతరుల వాహనాలతో నీరు పాదచారులపై పడడంతో అందరు ఇబ్బంది పడ్డారు.వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని తహసిల్ చౌరస్తా వద్ద డ్రైనేజీ, వరద నీరు నిలువకుండా నేరుగా డ్రైనేజ్ కు వెళ్లేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## పదవి విరమణ పొందిన ఎంపిడిఓకు సన్మానం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జూన్ (30) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం లో ఎంపీడీవోగా పదవి విరమణ పొందిన సాంబరి చంద్రశేఖర్ ను సోమవారం పంచాయతీ కార్యదర్శులు,ఫిల్డు అసిస్టెంట్లు, కంప్యూటర్ అపరేటర్ లు ,కార్యలయ సిబ్బంది శాలువ పులమాలలతో ఘణంగ సన్మాణించి పలు జ్ఞాప్తికలు అందజేశారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఘనంగా సత్కరించిన సామాజిక వ్యక్తులు



**చురకలు విలేకరి జగిత్యాల జూన్ (30) :** జగిత్యాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో టి డబ్ల్యూ ఎఫ్ అధ్యక్షులు ద్యావర సంజీవరాజ్, ప్రధాన కార్యదర్శి మేని రవీందర్రావు, ఉపాధ్యక్షులు రాగం రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రేణిగుంట శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ అనంతుల కాంతారావు లను సామాజిక వ్యక్తులైన రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి నక్క విజయ్ కుమార్, డిక్కీ జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్, మిత్రులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నక్క విజయ్,నల్ల శ్యామ్ లు మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమైనదని ప్రభుత్వానికి ప్రజలకు మధ్యభారతిగా ఉండి నిరంతరం తమ నైపుణ్యముతో వార్తలను సేకరించి ప్రచురించడం ఎంతో ముఖ్యమైనది అని అన్నారు. సమాజంలో పాత్రికేయులు నిరంతరం సమాజ అభివృద్ధి కోసం ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్తూ అధికారులను అప్రమత్తంగా ఉండుటకు ఎంతో కృషి చేస్తున్నారని అదేవిధంగా ప్రజాప్రతినిలకు ప్రజలకు నిరంతరం ప్రభుత్వం పథకాలను అవగాహన కల్పిస్తుందం ఎంతో అమోఘమైన విషయమని పేర్కొన్నారు.టీడబ్ల్యూజెఎఫ్ జిల్లా బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గం ఎందరికో మార్గదర్శకం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రత్నయ్య, శైలేందర్ ,ప్రవీణ్,సైదురాజు,మమత,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవితో బాధ్యత పెరిగింది

**-టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీను బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30 :** కాంగ్రెస్ అధిష్టానం తనకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించినందుకు నాపై బాధ్యత పెరిగిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు అన్నారు.సోమవారం వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. హన్మకొండలో కొడెం కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కెఆర్ దిలీప్ రాజు ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ విస్తృత సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శీను బాబు మాట్లాడుతూ తనను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా నియమించిన అధిష్టానానికి శీను బాబు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రతి కార్యకర్త పట్టుదలతో ఉంటే సాధించలేనిది ఏమీ లేదని జిల్లా పరిషత్ మండల పరిషత్ తోపాటు సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని అన్నారు.ముఖ్య అతిథిలుగా పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, టిపిసిసి ప్రధాన,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జక్కిడి శివ చరణ్ రెడ్డి హాజరై విత్ ఐవైసీ యాప్ మరియు స్థానిక సంస్థ ఎన్నికలు,పలు అంశాలపై యువజన కాంగ్రెస్ నాయ కులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

## రాష్ట్ర సంస్కృతిక శాఖ గౌరవ సలహాదారుడిగా

# డాక్టర్ దరువు ఎల్లన్న నియామకం

**-తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు దరువు ఎల్లన్నకు ప్రభుత్వంలో దక్కిన గౌరవం**

**-హర్షం వ్యక్తం చేస్తున్న కళాకారులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 30 :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు ఉస్మానియా జేఏసీ చైర్మన్ డాక్టర్ దరువు ఎల్లన్నను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక శాఖ గౌరవ సలహాదారునిగా నియమించింది.డాక్టర్ దరువు ఎల్లన్న తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థి జేఏసీ చైర్మన్‌గా ఉద్యమాన్ని ముందుండి నడిపించారు.తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులను తలుచుకుంటూ ఎన్నో పాటలను రాసి తెలంగాణలోని ప్రతి పల్లెలో దరువు కళా బృందం ద్వారా ఆ పాటలు ప్రతి నోట వినిపించేలా ప్రజలను చైతన్యం చేశాడు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొని చంచల్ గూడ జైల్లో కూడా ఉండి జైలు జీవితాన్ని గడుపుతూ జైల్లో ఉన్న స్థితిగతులను పాట రూపంలో ప్రజలకు వినిపించాడు. తెలంగాణ ఉద్యమం తర్వాత సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కలలుగన్న నియామకాలు లేకపోవడంతో తన పాటతో పల్లె పల్లె తిరుగుతూ అవకాశం వచ్చినప్పుడల్లా తెలంగాణను ఎందుకు సాధించుకున్నాము వివరించాడు. తెలంగాణ సాధించిన తర్వాత గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు సరైన న్యాయం చేయకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ త్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి రుణపడి ఉండేవిధంగా ఉస్మానియా నుండే దరువు ఎల్లన్న సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి, ఉస్మానియా జేఏసీ బృందంతో కలిసి ఢిల్లీలో సోనియాగాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో తెలంగాణ సంస్కృతిక శాఖ ముఖ్య సలహాదారుడిగా డాక్టర్ దరువు ఎల్లన్న నియామకం కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.దరువు ఎల్లన్న నియామకంతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండ లింగంపల్లి గ్రామానికి చెందిన దరువు ఎల్లన్న చిన్ననాటి నుండి ఎన్నో పాటలు పాడుతూ ప్రజలను మేల్కొ ల్పుతూ ఉండేవాడు.దరువు ఎల్లన్న పాటలను ప్రజలను మేల్కొల్పే విధానాన్ని చూసి రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖ సలహాదారుడిగా నియమించడం అభినందనీయమని పలువురు ఉస్మానియా విద్యార్థులు,ఆధ్యాపకులు, తెలంగాణ రాష్ట్రంలోని కవులు, కళాకారులు, రచయితలు ఆనందం వ్యక్తం చేశారు.

# జూలై 6 నుండి సమ్మెకు దిగుతాం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30 :** వచ్చేనెల జూలై ఆరు నుండి సమ్మెకు దిగుతామని టీవీ ఏసి జేఏసీ పెద్దపల్లి జిల్లాకు కన్వీనర్ దుర్గం విశ్వనాథ్ అన్నారు.తెలంగాణ విద్యుత్ సంస్థలో 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని జూలై 14 న ఆర్టిజన్ కార్మికుల సమ్మె బాట ప్రభుత్వం మరియు యాజమాన్యం తమతో చర్చలు జరిపి ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ డిమాండ్ ని పరిష్కరించాలి లేనిపక్షంలో జులై 14 ఉదయం 6 గంటల నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటాం.పెద్దపల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,000 మంది ఆర్టిజన్ కార్మికులని విద్యార్హత బట్టి కన్వర్షన్ చేయాలని కోరారు, టీవీ ఏసీ జెఏసి ఆధ్వర్యంలో గత తొమ్మిది నెలల నుండి అనేక దఫాలుగా ప్రభుత్వానికి మరియు యాజమాన్యానికి తమ యొక్క సమస్యలను విన్నవించుకున్నా కూడా ఎటువంటి స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులు సమ్మె బాట పట్టారు.పెద్దపల్లి జిల్లా ఆర్టిజన్ కార్మికులు ఈ రోజు రామగుండం ట్రాన్స్కో డివిజన్ ఆఫీస్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రామగుండం డివిజన్ ముఖ్య నాయకులు ఆవుల మహేష్, కొంకటి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.జూలై 14 వ తారీకు రోజున చేసే నిరవధిక సమ్మె కు పెద్దపల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ ట్రాన్స్కో జెన్కో ఆర్టిజన్ కార్మికులందరూ యూనియన్ కు అతీతంగా పాల్గొనీ ఆర్టిజన్ కార్మికుల ఏకైక డిమాండ్ కన్వర్షన్ సాధనకై ముందుకు వచ్చి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.ముఖ్యంగా ఒకటే సంస్థ లో ఒకటే రూల్స్ ఇంప్లిమెంట్ చేయాలని ఆర్టిజన్ కార్మికుల స్టాండింగ్ ఆర్డర్ రద్దు చేసి ఏ పీ ఎస్ ఈ బి రూల్స్ అమలు చేసి విద్యార్హతను బట్టి కన్వర్షన్ చేయాలని యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయడం వలన ప్రభుత్వానికి మరియు యజమాన్యానికి ఎటువంటి ఆర్థిక భారం పడదని ప్రభుత్వాన్ని కోరారు, జూలై 14 న నిరవధిక సమ్మెను ప్రతి ఆర్టిజన్ కార్మికులు డ్యూటీ బహిష్కరించి సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు.పెద్దపల్లి జిల్లా ఎన్ పి డి సి ఎల్ ట్రాన్స్కో జన్కో ఆర్టిజన్ కార్మికులందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని దుర్గం విశ్వనాథ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి నాయకులు ఆవుల మహేష్, కొంకటి శ్రీనివాస్, జి. కిరణ్ కుమార్, బి. శ్రీనివాస్, శ్యామ్, అంజద్, కృష్ణ, జి. శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, మహేందర్, సాజిద్ పాషా, శ్రీను, మధు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివరాహస్వామి డైరెక్టర్ పదవి ఇవ్వండి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 30 :** కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన బొల్లెపల్లి లక్ష్మయ్య గౌడ్ తనకు ప్రముఖ పుణ్యక్షేత్ర మైన శ్రీ ఆది వరహాస్వామి డైరెక్టర్ పదవి మంత్రి శ్రీధర్ బాబు ఇవ్వాలని కోరారు.ఇటీవలే ఆశాబాహులు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ అధిష్టానం కోరింది. తాను గత దివంగత శ్రీపాదరావు హయామ్ నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నానని అలాగే 20 సంవత్సరాల పాటు జూలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగించడం జరిగిందని లక్ష్మయ్య పేర్కొన్నారు. ఒక మారు జూలపల్లి వార్డు సభ్యునిగా చేయడం జరిగిందని స్పష్టం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మండల కో కన్వీనర్ గా పదవి చేయడం జరిగిందని అన్నారు. కావున తనను గుర్తించి మంత్రి శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని శ్రీ ఆది వరహాస్వామి డైరెక్టర్ పదవి ఇవ్వాలని మంత్రిని కోరారు.

## ఉత్తమ సేవకు ప్రశంస పురస్కారం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30 :** లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పూదరి దత్తాగౌడ్ చేసిన ఉత్తమ సేవలకు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 Gగవర్నర్ లయన్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు ప్రశంస పురస్కారం అందజేశారు.ఆదివారం రాత్రి మంచిర్యాల లోని వి స్క్వేర్ బాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో దత్తాగౌడ్ కు అరుదైన గౌరవం దక్కింది.2024-25 లయనిస్టిక్ సంవత్సరానికి గాను ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలనుండి 2258 మంది పేద ప్రజలకు ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి కళ్ళలో వెలుగులు నింపారని,ఉచిత రవాణా భోజన వసతులు కల్పించారని గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు కొనియాడారు.

## పెద్దమ్మ గుడికి వంట పాత్ర బహూకరణ



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 30 :** వీణవంక మండల పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోనీ పెద్దమ్మ గుడిలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. దీనికి కావలసిన వంట పాత్రలను 6500 రూ.. విలువ వాటిని గ్రామానికి చెందిన బండారి రజిత-రవి పటేల్ బహుకరణ చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్, ఎండి షాబొద్దీన్, దూలం నర్సయ్య, కనకం శ్యాంసన్, ముద్దసాని కుమార్ లు ఉన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐ,హెడ్ కానిస్టేబుల్



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 30 :** వీణవంక పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రవి, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గత కొన్ని సంవత్సరాలుగా తమ యొక్క విశిష్ట సేవలు అందించి సోమ వారం పదవీ విరమణ పొందారు.విరిని శాలువాతో సన్మానించారు.జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి స్టేషన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30 :** అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో మండలానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 12 లక్షల 48 వేల రూపాయల విలువగల చెక్కులను, 31 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 31 లక్షల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించేలా రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని, అర్హులకు విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నరసింహ రెడ్డి,వైస్ చైర్మన్ బాపిరాజు,ఎంపీడీవో గంగాధర్, అధికారులు,మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడులకు ధీటుగా సర్కార్ బడులు నిలవాలి

**-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 30 :** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులు నిలవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండలం అన్నారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీగోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు వేగవంతమైన చర్యలు చేపట్టిందన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. సౌకర్యాల కల్పనతోనే సరిపోదని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరిగితేనో ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా ఎదగగలుగుతామని ఆయన పేర్కొన్నారు. విద్యాప్రమాణాలు పెంచడమే కాకుండా విద్యార్థుల ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత గురువులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలను వారి తలరాతలను మార్చగలిగే శక్తి సామర్థ్యాలు గురువులకు ఉందని తాను గట్టిగా నమ్ముతున్నానని చెప్పారు. అదే విధంగా ఉపాధ్యాయులు కూడా వారి బోధనా సామర్థ్యాలు పెంచుకుంటూ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠాన్ని బోధించడానికి ముందుగానే ఎంత మంది ఉపాధ్యాయులు పాఠం చదవి నోట్స్ తయారుచేసుకుంటున్నారో పంతుళ్లు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. అలాగే తెలుగు, ఆంగ్ల మాధ్యమాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా వారి భాషల్లో పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కవ్వంపల్లి పేర్కొన్నారు. ప్రతి గురువు పాఠాలు చెప్పేందుకు అవసరమైన నోట్స్ తయారు చేసుకున్నారా లేదా, ఆంగ్ల ఉపాధ్యాయులు విధిగా ఆంగ్ల వార్తాపత్రికలు చదువుతున్నారా లేదా ,తెలుగు ఉపాధ్యాయులు కాంపోజిషన్స్ రాస్తున్నారా లేదా,గణిత ఉపాధ్యాయులు గణితం, అబాకస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్ రీజనింగ్ వంటి అంశాల్లో దృష్టి సారిస్తున్నారా లేదా ఒకసారి పరిశీలన చేసుకుని ఆ దిశగా దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోరారు. సులువుగా అర్థమయ్యే విధంగా పాఠాలు బోధించే ఉపాధ్యాయులకు విద్యార్థులు అభిమానులుగా మారిపోతారని, విద్యార్థుల ఫాలో యింగే ఉపాధ్యాయుల సమర్థతకు నిదర్శనమని కవ్వంపల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నెపోలియన్ బోనపార్టీ, బెనిటో ముస్సోలిని, అడాల్ఫ్ హిట్లర్ , ఇల్యిచ్ ఉల్యనోవ్ వ్లాదిమిర్ లెనిన్ ల గురించి ప్రపంచ యుద్ధాలు గురించి ఎమ్మెల్యే కవ్వంపల్లి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రేమిడి తిరుమల్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బి.మహేందర్, బుర్ర శ్రీధర్, మడుపు ప్రేమ్ కుమార్, వెంకటేష్, మీస సత్యనారాయణ, మాడ తిరుపతిరెడ్డి, మాతంగి సహదేవ్, సునీల్, వంగల మల్లేశం,పాఠశాల ప్రధానోపాధ్యా యుడు సుదర్శనంతో పాటు ఉపాధ్యా యులు,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మీరు మాకు మద్దతు ఇవ్వండి... మీ సంక్షేమం మా బాధ్యత

**-ఇందిరమ్మ రాజ్యం రావడం వల్లే నిరుపేదలకు ఇండ్లు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30 :** మీరు మాకు మద్దతు ఇస్తే మీ సంక్షేమమే మా కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం ఐతరాజ్ పల్లి లో రూ.57 లక్షల నిధులతో, భూపతిపూర్ లో రూ.33 లక్షల నిధులతో, గొల్లపల్లి లో రూ.48 లక్షల నిధులతో, నారాయణరావుపల్లి లో రూ.15 లక్షల నిధులతో, సాంబయ్య పల్లి గ్రామంలో రూ.15లక్షల నిధులతో చేపట్టిన పలు సిసి రోడ్లకు సోమవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముగ్గుల పోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడం వల్లే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతరత్రా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. అలాగే,ఆరు గ్యారెంటీల అమలు తోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడు న్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సర్పంచులు,ఎంపీటీసీలు,జడ్పిటిసిలు, ఎంపీపీలు ఇతరత్రా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్,కాంగ్రెస్ పార్టీ లీడర్లు దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు,కాల్లపల్లి జానీ,తీర్మాల్ రావు ,), వెంకటరమణ రావు,గుజ్జేటి వెంకన్న, రమేష్,ఎర్రం రాజిరెడ్డి,నాయిని రాజిరెడ్డి, రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి,శంకర్, శ్రవణ్ రాజిరెడ్డి, చిన్నయ్య అరవైరెక, మరియు ఎంపీడీవో, పలువురు అధికా రులు కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### బాధితుల సమస్యలకు

# తక్షణ పరిష్కారానికి చర్యలు



**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 30 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది ఆర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందు పరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

### కమాన్ పూర్ లైన్స్ క్లబ్

# అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 30 :**

కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా సాన రామకృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పరిధిలోగల ఆదర్శనగర్ సానా గార్డెన్లో సోమవారం జరిగిన ఎన్నికలకు320 జి. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ మాలేటి శ్రీనివాస్ రావు, జెడ్ సి జి సునీత ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ప్రధాన కార్యదర్శిగా నల్లవెల్లి శంకర్, కోశాధికారిగా డాక్టర్ పి విజయ్ కుమార్ నియమితులయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఇనగంటి భాస్కరరావు, బోనాల వెంకటస్వామి, క్లబ్ సర్వీస్ చైర్మన్గా మచ్చ గిరి రాము, క్లబ్బు సభ్యత్వ చైర్మన్గా సిహెచ్ లింగమూర్తి, క్లబ్ మార్కెట్ చైర్ మెన్ గా జబ్బార్ ఖాన్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ గా కోలేటి మారుతి, బండ సాయి శంకర్, తిమ్మరాజు శరత్ కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ గా కోలేటి చంద్రశేఖర్, క్లబ్బు ఎల్ సి ఎఫ్ చైర్ పర్సన్ గా చొప్పరి సంతోష్ ఎన్నికయ్యారు. దీంతో నియమితులైన అధ్యక్ష కార్యదర్శులతోపాటు కోశాధికారి విజయ్ సాన రామకృష్ణారెడ్డి, నల్లవెల్లి శంకర్, పి విజయ్ కుమార్ లను, సభ్యులు ఘనంగా సన్మానించారు.